నోటిఫికేషన్స్

ఉద్యోగాలు

ఎన్ఎల్సీఐఎల్‌లో 295 ఖాళీలు

నవరత్న సంస్థల్లో ఒకటైన ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్(ఎన్ఎల్‌సీఐఎల్) వివిధ విభాగాల్లో 295 ఖాళీల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.
విభాగాల వారీ ఖాళీలు: మెకానికల్ 120, ఎలక్ట్రికల్ 109, సివిల్ 28, మైనింగ్ 17, కంప్యూటర్ 21.
అర్హత: సంబంధిత లేదా అనుబంధ విభాగాల్లో బీఈ/బీటెక్ 60 (ఎస్సీ, ఎస్టీలు 50) శాతం మార్కులతో పూర్తిచేయాలి. అలాగే గేట్-2023లో అర్హత పొందాలి. **ఎంపిక:** గేట్ స్కోరు, ఇంటర్వ్యూలతో **వేతనం:** ఏడాదికి రూ.13.32 లక్షలు
ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రారంభం: నవంబరు 22 ఉదయం 10 గంటల నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తులకు గడువు: డిసెంబరు 21 సాయంత్రం 5 గంటల వరకు
దరఖాస్తు ఫీజు: రూ.854. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.354.
వెబ్‌సైట్: https://www.nlcindia.in/

ప్రాజెక్ట్ అసిస్టెంట్, బ్లాక్ కోఆర్డినేటర్‌లు

నరసరావుపేటలోని జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం- ఒప్పంద ప్రాతిపదికన పల్నాడు జిల్లాలో 10 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
1. ప్రాజెక్ట్ అసిస్టెంట్: 01 **2. బ్లాక్ కోఆర్డినేటర్:** 09
అర్హత: సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ డిప్లొమాతో పాటు పని అనుభవం. **వయసు:** 25-42 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు జిల్లా ప్రాజెక్ట్ అసిస్టెంట్‌కు రూ.18,000. బ్లాక్ కోఆర్డినేటర్‌కు రూ.20,000.
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'జిల్లా మహిళా, శిశు సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయం, బరంపేట, నరసరావుపేట, పల్నాడు జిల్లా' చిరునామాకు పంపించాలి.
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 28-11-2023.
వెబ్‌సైట్: https://palnadu.ap.gov.in/

ల్యాబ్ అటెండెంట్, ఆఫీస్ సబార్డినేట్‌లు

కుటుంబ, వైద్యారోగ్య సంక్షేమ శాఖ తిరుపతిలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్/ ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన 26 ఉద్యోగాల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.
ఉద్యోగాలు: ఎలక్ట్రీషియన్, మెకానిక్, ల్యాబ్ అటెండెంట్, ఆఫీస్ సబార్డినేట్, నర్సింగ్ ఆర్డర్లీ, మార్చురీ మెకానిక్, డీఈఓ, జనరల్ డ్యూటీ అటెండెంట్. **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, ఐటీఐ, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీడీసీఏ.
వయసు: 42 సంవత్సరాలు మించకూడదు.
ఎంపిక: విద్యార్హత మార్కులు, పని అనుభవం, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా
దరఖాస్తు: ఆఫ్‌లైన్ దరఖాస్తులను 'ప్రిన్సిపల్ కార్యాలయం, ఎస్వీ మెడికల్ కళాశాల, తిరుపతి' చిరునామాకు పంపించాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: 28-11-2023.
వెబ్‌సైట్: https://tirupati.ap.gov.in/

స్కాలర్‌షిప్‌లు

ఎన్టీఆర్ గర్ల్స్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ టెస్ట్

ప్రతిభ గల విద్యార్థినులకు ఉపకారవేతనం అందించడానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఏటా నిర్వహించే గర్ల్స్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ టెస్ట్ (జీఈఎస్‌టీ-2024)ను డిసెంబర్ 17న నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ విద్యాసంస్థ వెల్లడించింది. మొదటి పది ర్యాంకులు పొందినవారికి నెలకు రూ.5 వేలు, తర్వాతి 15 ర్యాంకులు పొందినవారికి నెలకు రూ.3 వేల చొప్పున ఎన్టీఆర్ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేసేవరకు ఇవ్వనున్నారు.
అర్హులు: పదో తరగతి చదువుతున్న విద్యార్థినులు.
పరీక్ష: ఆబ్జెక్టివ్ టైప్ విధానంలో జరుగుతుంది. 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. వ్యవధి 2 గంటలు.
పరీక్షాంశాలు: మ్యాథ్స్, సైన్స్, సోషల్, ఇంగ్లిష్, కరెంట్ అఫైర్స్, జీకే, పదో తరగతి స్థాయి రీజనింగ్.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15-12-2023.
పరీక్ష తేదీ: 17-12-2023.
స్థలం: ఎన్టీఆర్ జూనియర్ మహిళా కళాశాల, చిలుకూరు బాలాజీ టెంపుల్ రోడ్, హిమాయత్ నగర్ గ్రామం, మొయినాబాద్ మండలం, ఆర్ఆర్ జిల్లా.
వెబ్‌సైట్: https://ntrtrust.org/ntr-gest-scholarship/

లక్షన్నర కొలువులు.. పరీక్ష ఒకటే!

టీసీఎస్ ఎన్‌క్యూటీతో అవకాశం

ప్రసిద్ధ కార్పొరేట్ సంస్థల్లో ఉద్యోగాలకు ప్రకటన వెలువడిన ప్పుడు.. విడిగా దరఖాస్తు చేసుకుని, పరీక్షకు సిద్ధం కావాల్సిందే. ఒక్కో దానికీ దరఖాస్తు చేయాలంటే.. సంస్థలవారీ పరీక్షలకు సన్నద్ధం కావాలంటే.. చాలా కష్టం. ఇప్పుడీ చింత లేదు. ఒకే పరీక్షతో పేరున్న సంస్థల్లో కొలువులకు పోటీ పడే అవ కాశం వచ్చింది. ఇందుకోసం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) జాతీయ అర్హత పరీక్ష (నేషనల్ క్వాలిఫయర్ టెస్టు) రాస్తే చాలు. వివిధ సంస్థలు, విభాగాల్లో 1.60 లక్షల ఉద్యోగాలకు పోటీ పడవచ్చు.

టీ, బీఎఫ్ఎస్ఐ, ఎఫ్ఎంసీజీ, ఎడ్‌టెక్.. ఇలా 23 కంటే ఎక్కువ పరిశ్రమల్లో 170కి పైగా హోదాల్లో పలు ఉద్యోగాలు అందుతున్నాయి. టీసీఎస్, జియో ప్లాట్‌ఫాం, ఆసియన్ పెయింట్స్, టీవీఎస్ మోటార్స్.. ఇలా ఎన్నో పేరున్న సంస్థలు జాబితాలో ఉన్నాయి. ఐటీలో సాఫ్ట్‌వేర్ డెవలపర్, ఫుల్‌స్టాక్ డెవలపర్, క్లౌడ్ ఇంజినీర్.. ఇలా 20 కంటే ఎక్కువే హోదాలు దక్కు తాయి. బిజినెస్ అనలిస్ట్, హెచ్ఆర్ స్పెషలిస్ట్, సేల్స్ ఎగ్జిక్యూటివ్.. ఇలా 150కి పైగా నాన్ ఐటీ ఉద్యోగాలూ పొందవచ్చు. అవకాశం వచ్చి నవారు గరిష్ఠంగా రూ.19 లక్షల వార్షిక వేతనమూ అందుకోవచ్చు.

ఆసక్తి ఉన్నవారు ముందు టీసీఎస్ ఎన్‌క్యూటీ కోసం ఆన్‌లైన్‌లో వివ రాలు నమోదు చేసుకోవాలి. తర్వాత పరీక్ష రాయాలి. అనంతరం అందులో సాధించిన స్కోరుతో టీసీఎస్ ఎన్‌క్యూటీ వెబ్‌సైట్‌లోనే పలు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. లేదా ఇతర సంస్థల వెబ్‌సైట్లలోకి వెళ్లి వాటిలోనూ ఈ స్కోరుతో వివరాలు పంపవచ్చు.

ఎన్ని సార్లైనా...

పరీక్షలు ఆంగ్ల మాధ్యమంలోనే ఉంటాయి. రుణాత్మక మార్కులు లేవు. మొదటి పరీక్షకు పేరు నమోదు చేసుకున్న 90 రోజుల వ్యవధి తర్వాత మళ్లీ ఫీజు చెల్లించి, పరీక్ష రాసుకోవచ్చు. ఇలా ఎన్నిసార్లైనా అవకాశం కల్పి స్తారు. ఎక్కువ మార్కులు పొందిన స్కోరును పరిగణనలోకి తీసుకుం టారు. అన్ని ఎన్‌క్యూటీ పరీక్షల స్కోరూ రెండేళ్ల వరకు చెల్లుతుంది. పరీక్షలన్నీ టీసీఎస్ అయాన్ కేంద్రాల్లోనే నిర్వహిస్తారు. ప్రతి రెండు నుంచి నాలుగు వారాలకు ఒకసారి ఇవి జరుగుతాయి. పరీక్షల్లో కటాఫ్, పాస్, ఫెయిల్ మార్కులు ఉండవు. సాధించిన స్కోరుతో సంతృప్తి చెందితే ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకో వచ్చు. ఆన్‌లైన్‌లో ఉచితంగా లెర్నింగ్ కోర్సులతోపాటు ప్రాక్టీస్ టెస్టులూ ఉన్నాయి. అలాగే మరికొంత స్వల్ప మొత్తం చెల్లిస్తే విస్తృతంగా కోర్సు మెటీరియల్, ప్రాక్టీస్ పరీక్షలు పొందవచ్చు. ఉద్యోగం ఆశించే పరిశ్రమ/ హోదా ప్రకారం పలు పరీక్షలు ఉన్నాయి. వాటిలో అభ్యర్థులు తమకు అవసరమైనవి ఎంచుకోవాలి. ఆసక్తి ఉంటే ఎన్‌క్యూటీలో ఉన్న అన్ని పరీక్షలూ రాసుకోవచ్చు.

ముఖ్య వివరాలు

అర్హత: ప్రీ ఫైనల్, చివరి ఏడాది కోర్సులు చదువుతున్న ఏదైనా డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు వీటిని రాసుకోవచ్చు. 2018 నుంచి 2024లోపు చదువు పూర్తయిన, పూర్తిచేసుకుంటున్న వారంతా అర్హులే. ఒకవేళ ఇప్ప టికే ఏదైనా ఉద్యోగంలో ఉన్నవారైతే అనుభవం రెండేళ్లలోపు ఉంటే మేటి అవకాశాల నిమిత్తం వారూ ప్రయత్నించవచ్చు.
వయసు: 30 ఏళ్లలోపు ఉండాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: నవంబరు 27
ప్రవేశ పత్రాలు: పరీక్షకు రెండు రోజుల ముందు అభ్యర్థుల ఈ మెయిల్‌కు అందుతాయి.
పరీక్ష తేదీ: డిసెంబరు 9
తర్వాత నిర్వహించే పరీక్ష తేదీ: జనవరి 14 (దీనికీ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు)
వెబ్‌సైట్: https://learning.tcsionhub.in/hub/national-qualifier-test/

ఎన్‌క్యూటీ కాగ్నిటివ్

భిన్న పరిశ్రమలు/ సంస్థల్లో ఐటీ, నాన్ ఐటీ ఉద్యోగాలకు కాగ్నిటివ్ స్కోరు ఉపయోగ పడుతుంది. ఈ పరీక్షతో వెర్బల్, న్యూమరికల్, రీజనింగ్ నైపుణ్యాలు తెలుసుకుంటారు. పరీక్ష రుసుము రూ.599. ఈ మొత్తాన్ని చెల్లిస్తే 30 గంటలు ఆన్‌లైన్‌లో నేర్చుకో వచ్చు. అలాగే పరీక్షకు ముందు ఒక ప్రాక్టీస్ టెస్టూ రాసుకోవచ్చు. కాగ్నిటివ్ స్కోరుతో ఒక్క టీసీఎస్‌లోనే యాభై వేలకు పైగా ఐటీ సర్వీసెస్/బీపీవో ఉద్యోగాలు ఉన్నాయి. ఇతర కార్పొరేట్ సంస్థల్లో ఐటీ/ప్రొడక్ట్ సాఫ్ట్‌వేర్ విభాగాల్లో 28,000 కొలువులు పొంద వచ్చు. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్ విభాగాల్లో 24,300 ఇతర అంటే. . ఆటోమోటివ్, ఈ కామర్స్/ ఇంటర్నెట్, ఎఫ్ఎంసీజీ, హెల్త్‌కేర్, మాన్యుఫ్యాక్చరింగ్, రిటైల్, టెలికాం, మార్కెటింగ్ అండ్ అడ్వర్టైజింగ్, ఎడ్‌టెక్.. ఇలా పలు పరిశ్రమలకు చెందిన సంస్థల్లో 15,300 ఉద్యోగాలు పొందవచ్చు. ఈ పరీక్షతోనే 121 హోదాల్లో లక్షకు పైగా ఉద్యోగాలకు పోటీ పడొచ్చు. అన్ని విద్యా నేపథ్యాలవారూ ఈ పరీక్షకు అర్హులే.

రూ.999 చెల్లించి ఎన్‌క్యూటీ కాగ్నిటివ్ విత్ ప్రిపరేషన్ ప్యాక్ పొందవచ్చు. దీన్ని తీసుకున్నవారు ఆన్‌లైన్‌లో 60 గంటలు కోర్సు బేసిక్, అడ్వాన్స్‌డ్ స్థాయిలో నేర్చుకో వచ్చు. కాగ్నిటివ్ నైపుణ్యాలూ పెంచుకోవచ్చు. అలాగే పరీక్షకు ముందు 3 ప్రాక్టీస్ టెస్టులు రాసుకోవచ్చు. సైకోమెట్రిక్ టెస్టు, ఇంటర్వ్యూలను ఎదుర్కొనేలా కెరియర్ రెడీ నెస్ కోర్సు, ప్రిపరేషన్ మెటీరియల్ పొందవచ్చు. కొన్ని ప్రశ్నలకు మీరిచ్చే సమాధానా లతో.. మీ ఆసక్తులు, సామర్థ్యాలు, నైపుణ్యాలు, పని విలువలు.. వీటిని మదింపుచే యడం ద్వారా మీ గురించి తెలిపే నివేదికనూ పొందవచ్చు.

పరీక్ష ఎలా?

65 మార్కులకు దీన్ని 105 నిమిషాల వ్యవధిలో నిర్వహిస్తారు. మూడు విభాగాల్లో ప్రశ్నలు వస్తాయి. న్యూమరికల్ ఎబిలిటీలో నంబర్ సిస్టం, అరిథ్‌మెటిక్, ఎలిమెంటరీ స్టాటిస్టిక్స్, డేటా ఇంటర్‌ప్రెటేషన్ నుంచి 20 మార్కులకు ప్రశ్నలు ఉంటాయి. వ్యవధి 25 నిమిషాలు. వెర్బల్ ఎబిలిటీలో ఇంగ్లిష్ గ్రామర్, రీడింగ్ కాంప్రహెన్షన్ నుంచి 25 మార్కులకు 25 నిమిషాల్లో ప్రశ్నలు పూర్తిచేయాలి. రీజనింగ్ ఎబిలిటీలో ఐడెంటిఫ యింగ్ వర్డ్ అండ్ న్యూమరికల్ ప్యాటర్న్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్, ఫిగరల్ అండ్ ఫ్యాక్చు వల్ అనాలిసిస్, డెసిషన్ మేకింగ్, ప్రపోజిషనల్ రీజనింగ్, విజువల్/స్పేషియల్ రీజ నింగ్ విభాగాల్లో 20 మార్కులకు ప్రశ్నలు అడుగుతారు. వ్యవధి 25 నిమిషాలు. సైకో మెట్రిక్‌లో భాగంగా బిగ్ 5 మోడల్ ఆధారంగా.. పర్సనాలిటీ ట్రైట్, మోటివేషన్ నీడ్ థియరీతో మోటివేషన్ టెస్టు 30 నిమిషాల వ్యవధితో నిర్వహిస్తారు.

ఎన్‌క్యూటీ-ఐటీ

ఐటీలో అధిక వేతనంతో ఉద్యోగాలు ఆశించేవారు రాయదగిన పరీక్ష ఇది. ఈ విధానంలో అవకాశం వచ్చినవారికి రూ.3 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు వార్షిక వేతనం లభిస్తుంది. కోడింగ్, ఆప్టిట్యూడ్‌లో అడ్వాన్స్‌డ్ నైపుణ్యాలు తెలుసుకునేలా పరీక్ష నిర్వ హిస్తారు. ఇందుకోసం రూ.999 ఫీజు చెల్లించాలి. ఇందులో భాగంగానే 30 గంటలు ఆన్‌లైన్ లెర్నింగ్, ఒక ఉచిత ప్రాక్టీస్ టెస్టు, సైకోమెట్రిక్ టెస్టు, ఇంటర్వ్యూలు ఎదుర్కునేలా కెరియర్ రెడీనెస్ కోర్సు, మీ నైపుణ్యాలకు సంబంధించిన నివేదిక పొంద వచ్చు. ఈ పరీక్షను ఫ్రెషర్లు, రెండేళ్లలోపు పని అనుభవం ఉన్న వారు రాసుకోవచ్చు. ఈ పరీక్షలో స్కోరుతో ఎంట్రీ లెవెల్ ఉద్యో గాలు అంటే డెవలపర్, సిస్టమ్ ఇంజినీర్, ఐటీ ఎనలిస్ట్.. మొదలై నవి పొందవచ్చు. ఫ్రెషర్స్ అయితే రూ.8 లక్షల వరకు వేతనం దక్కుతుంది. పార్ట్-బి అడ్వాన్స్‌డ్ సెక్షన్‌లో నైపుణ్యం చూపినవాళ్లు రూ.7 లక్షలు మొదలు కొని, వీలైనంత అధిక వేతనం పొంద వచ్చు. ఈ పరీక్షలో ప్రతిభ చూపినవారు టీసీఎస్ నింజా, టీసీ ఎస్ డిజిటల్ ఆఫీసర్ ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చు.

ఎన్‌క్యూటీ ఐటీ విత్ ప్రిపరేషన్ ప్యాక్ రూ.2298 చెల్లించి పొందవచ్చు. దీనిద్వారా 60 గంటలపాటు బేసిక్, అడ్వాన్స్‌డ్ కాగ్నిటివ్ స్కిల్స్‌తోపాటు, ఐటీ ఫౌండేషన్‌లో 150 గంటలు ఆన్‌లైన్‌లో అభ్యసించవచ్చు. 3 ప్రాక్టీస్ పరీక్షలు, సైకోమెట్రిక్ టెస్టు రాసుకోవచ్చు. ఇంటర్వ్యూ కోసం కెరియర్ రెడీనెస్ కోర్సు పొందవచ్చు.

పరీక్షలో రెండు విభాగాలు

దీనికి 160 మార్కులు. వ్యవధి 195 నిమిషాలు. రెండు విభా గాలుంటాయి. పార్ట్-ఎ ఫౌండేషన్ సెక్షన్‌లో.. న్యూమరికల్ ఎబిలిటీ, వెర్బల్ ఎబిలిటీ, రీజనింగ్ ఎబిలిటీల్లో ప్రశ్నలు వస్తాయి. వీటికి 65 మార్కులు. పరీక్ష వ్యవధి 75 నిమి షాలు. పార్ట్-బి అడ్వాన్స్‌డ్ సెక్షన్‌లో.. అడ్వాన్స్‌డ్ క్వాంటిటే టివ్ ఎబిలిటీ, అడ్వాన్స్‌డ్ రీజనింగ్ ఎబిలిటీ, అడ్వాన్స్‌డ్ కోడిం గ్‌లో ప్రశ్నలు సంధిస్తారు. వీటికి 95 మార్కులు. వ్యవధి 90 నిమిషాలు. సైకోమెట్రిక్‌లో భాగంగా పర్సనాలిటీ ట్రైట్, మోటి వేషన్ టెస్టు ఉంటాయి. వ్యవధి 30 నిమిషాలు.

ఎన్‌క్యూటీ- బీఎఫ్ఎస్ఐ

ప్రైవేటు బ్యాంకింగ్, ఫైనాన్షియల్ విభాగాల్లో అధిక వేతనంతో ఉద్యో గాలు ఆశించేవారు రాయదగ్గ పరీక్ష ఇది. ఇందులో ప్రతిభావంతులు రూ.2.5 లక్షల నుంచి రూ.11 లక్షల వార్షిక వేతనం అందుకోవచ్చు. ఈ పరీక్ష కోసం రూ.999 చెల్లించాలి. ఇందులో భాగంగా 30 గంటల ఆన్‌లైన్ లెర్నింగ్ కోర్సు ఉచితంగా పొందవచ్చు. పరీక్షకు ముందు ఒక ప్రాక్టీస్ టెస్టు రాసుకోవచ్చు. ఇంటర్వ్యూలు ఎదుర్కోవడానికి కెరియర్ రెడీనెస్ కోర్సు, నైపుణ్యాలకు సంబంధించి ప్రత్యేక రిపోర్టు పొంద వచ్చు. ఫ్రెషర్లు, రెండేళ్లలోపు పని అనుభవం ఉన్నవారు పరీక్ష రాసు కోవచ్చు. వీరికి అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్, అకౌంట్ ఆపరేషన్స్ ఆఫీసర్, డేటా ఎనలిస్ట్, ఫైనాన్షియల్ ఎనలిస్ట్, ఆడిటర్, ఆపరేషన్స్ అకౌంట్ ఎగ్జిక్యూటివ్, టెల్లర్, క్యాషియర్.. తదితర ఉద్యోగాలు దక్కుతాయి.

పరీక్ష ఇలా:

మొత్తం 140 మార్కులు. వ్యవధి 180 నిమిషాలు. పార్ట్-ఎ కాగ్నిటివ్‌లో న్యూమరికల్, వెర్బల్, రీజనింగ్ విభాగాల్లో ప్రశ్నలు అడుగుతారు. వీటికి 65 మార్కులు. వ్యవధి 75 నిమిషాలు. పార్ట్-బిలో బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఇన్సూరెన్స్‌ల్లో ప్రశ్నలు వస్తాయి. ఈ విభాగానికి 75 మార్కులు. వ్యవధి 75 నిమిషాలు. కంప్యూటర్ ఆప్టి ట్యూడ్, జనరల్ నాలెడ్జ్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అవేర్‌నెస్, ఇన్సూరెన్స్ అండ్ ఎకానమీల నుంచి ప్రశ్నలు అడుగుతారు. సైకోమెట్రిక్ టెస్టు వ్యవధి 30 నిమిషాలు. ఇందులో పర్సనాలిటీ ట్రైట్, మోటివేషన్ టెస్టు ఉంటాయి.

ఇప్పుడు సాధ్యమేనా?

Q: 15 ఏళ్ల కిందట ఎలక్ట్రానిక్స్ (ఈసీఈ) డిగ్రీ చదివా. నా వయసు 38 సంవత్సరాలు. ఏ కోర్సులు చేస్తే సాఫ్ట్‌వేర్ ఉద్యోగావకాశా లుంటాయి? పోటీని తట్టుకుని ఉద్యోగం సాధించగలనా? - **మాలతి**

A: సాధారణంగా ప్రైవేటు ఉద్యోగం చేయడానికి వయసుతో పనిలేదు కానీ సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి ఎక్కువ వయసు కొంత ఇబ్బంది అయ్యే అవకాశం ఉంటుంది. మీరు ఇంజినీరింగ్ డిగ్రీ పూర్తి చేసిన ఈ 15 ఏళ్లలో అన్ని ఇంజినీరింగ్ కోర్సుల్లో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయి. మీరు ఎలక్ట్రానిక్స్‌లో ఇంజినీరింగ్ చేసి, ఇప్పుడు సాఫ్ట్‌వేర్ వైపు వెళ్దామనుకొంటున్నారు కాబట్టి, మరోసారి మీ ఇంజినీరింగ్ సబ్జెక్టుల్లో ప్రాథమిక అంశాలను పునశ్చరణ చేసుకోండి. సాఫ్ట్‌వేర్‌లో ఏ రంగంలో ఉద్యోగం చేయాలనుకుంటున్నారో ముందుగా నిర్ణయించుకోండి. అందుకోసం కొన్ని ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లు నేర్చుకోవాలి. ఆ తరువాత ఏదైనా సాఫ్ట్‌వేర్ శిక్షణ సంస్థలో చేరి ప్రస్తుతం బాగా డిమాండ్ ఉన్న కోర్సులను నేర్చుకొనే ప్రయత్నం చేయండి. మొదటే ప్రముఖ సంస్థలో కాకుండా, ఏదైనా చిన్న సంస్థలో ఉద్యోగం చేసి కొంత అనుభవం గడిం చండి. టీసీఎస్, పలు సంస్థలు మీలాంటి వారికోసం సెకండ్ కెరియర్ అనే అవకాశాల్ని కల్పిస్తున్నాయి. కుటుంబ కారణాల వల్ల విరామం తీసు కున్న మహిళలకు 40 సంవత్సరాల వైవయసులోనూ వివిధ ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాయి. కాకపోతే, ఉద్యోగానుభవం మాత్రం తప్పనిసరి. అదేవి ధంగా అమెజాన్, డెలాయిట్, గోల్డ్ మ్యాన్ సాచ్ ఇండియా, ఐబీఎం ఇండియా, ఎస్ఏపీ ఇండియా లాంటి సంస్థలు కూడా వయసుతో సంబంధం లేకుండా ప్రతిభ, నైపుణ్యాల ఆధారంగా మహిళలకు ఉద్యోగావ కాశాలు కల్పిస్తున్నాయి. వీటిలో కొన్ని సంస్థలు ముందుగా ఇంటర్న్‌షిప్ ఇచ్చి, ఆ తరువాత ఉద్యోగంలోకి తీసుకొంటున్నాయి. మీకు ఆసక్తి, అవ కాశం ఉంటే, డేటా సైన్స్/ అనలిటిక్స్‌లో పీజీ చేసి కూడా సాఫ్ట్‌వేర్ సంస్థల్లో ఉద్యోగ ప్రయత్నాలు చేయొచ్చు.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఎయిమ్స్ సంస్థల్లో 3,036 అవకాశాలు

న్యూదిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ సహా దేశవ్యాప్తంగా ఉన్న ఎయిమ్స్ సంస్థల్లో నాన్ ఫ్యాకల్టీ గ్రూప్ బి, సీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వెలువడింది. అర్హులైన అభ్యర్థులు డిసెంబరు 1లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

ఈ ప్రకటన ద్వారా ఎయిమ్స్ భటిండా, భోపాల్, భువనేశ్వర్, బీబీనగర్, బిలాస్‌పూర్, దేవ్‌ఘర్, గోరఖ్‌పుర్, జోధ్‌పుర్, కల్యాణి, మంగళగిరి, నాగ్‌పుర్, రాయ్‌బరేలీ, న్యూదిల్లీ, పట్నా, రాయ్‌పుర్, రాజ్‌కోట్, రిషికేశ్, విజయ్‌పుర్‌లో ఖాళీలను భర్తీ చేయనున్నారు.

సీబీటీ రాత పరీక్ష/ స్కిల్ టెస్ట్, డాక్యుమెంట్ వెరిఫి కేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. దరఖాస్తు ఫీజు రూ.3000. ఎస్సీ/ ఎస్టీ/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.2400. పీడబ్ల్యూ బీడీ అభ్యర్థులు ఫీజు చెల్లించనవసరం లేదు.

అభ్యర్థులకు అనువుగా ఉండే నిమిత్తం ఐదారు పోస్టులను ఒక గ్రూపుగా విభజించారు. వీటన్నింటికీ ఒక దరఖాస్తును పంపితే సరిపోతుంది. అభ్యర్థులు ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకుని ఆన్‌లైన్ దరఖాస్తును నింపాలి.

ఉద్యోగాన్ని బట్టి గరిష్ఠ వయసులో మార్పులు ఉంటాయి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, పీడబ్ల్యూబీడీలకు పదేళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్ గ్రూప్-బి పోస్టులకు ఐదేళ్లు, గ్రూప్-సి పోస్టులకు మూడేళ్లు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేళ్ల సడలింపు ఉంటుంది.

ఖాళీలు...

- సీనియర్ నర్సింగ్ ఆఫీసర్-555, జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్-144, జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్- 142, హాస్పిటల్ అటెండెంట్-417.. ఇంకా అసిస్టెంట్ డైటీషియన్, ఆడియోలజిస్ట్ అండ్ స్పీచ్ థెరపిస్ట్, క్యాషియర్, మెడికల్ రికార్డ్ టెక్నీషియన్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, లోయర్ డివిజన్ క్లర్క్, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్, డెంటల్ హైజీనిస్ట్/ టెక్నికల్ ఆఫీసర్, టెక్నీషియన్, గ్యాస్ పంప్ మెకానిక్, హాస్పిటల్ అటెండెంట్, ల్యాబ్ అటెండెంట్ (గ్రేడ్-2), ల్యాబ్ టెక్నీషియన్, సూపర్‌వైజర్, లైబ్రెరియన్, జూనియర్ ఇంజినీర్ (ఏసీ అండ్ ఆర్), జూనియర్ ఇంజినీర్ (సివిల్), జూనియర్ ఇంజినీర్ (ఎలక్ట్రికల్), జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, జూనియర్ ఫిజియోథెరపిస్ట్, స్టోర్ కీపర్, జూనియర్ వార్డెన్ (హౌస్‌కీపర్), మెడికల్ సోషల్ సర్వీస్ ఆఫీసర్ (గ్రేడ్-2), మెడికల్ సోషల్ వర్కర్, మార్చురీ అటెండెంట్, మల్టీ రిహేబిలిటేషన్ వర్కర్, ఆప్టోమెట్రిస్ట్, పెర్‌ఫ్యూజనిస్ట్, పర్సనల్ అసిస్టెంట్, ఫార్మసిస్ట్, ఫార్మసిస్ట్ ((గ్రేడ్-2)-.. మొదలైన 100 రకాల ఉద్యోగాలు ఉన్నాయి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 01.12.2023
సవరణ తేదీలు: 06-07 డిసెంబరు, 2023
అడ్మిట్ కార్డుల జారీ: 12.12.1023
పరీక్ష తేదీలు: 18-20 డిసెంబరు, 2023
వెబ్‌సైట్: http://www.aiimsexams.ac.in/

ఎంపిక: నియామక పరీక్ష రెండు భాగాలుగా ఉంటుంది. పార్ట్-1లో జనరల్, పార్ట్-2లో డొమైన్‌కు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి.

జనరల్: దీంట్లో 40 మల్టీఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్-10 ప్రశ్నలు, జనరల్ అవేర్‌నెస్ అండ్ నాలెడ్జ్ ఆఫ్ కంప్యూటర్స్- 10 ప్రశ్నలు, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్-10 ప్రశ్నలు, ఇంగ్లిష్/హిందీ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్-10 ప్రశ్నలు ఉంటాయి. వ్యవధి 45 నిమిషాలు.

డొమైన్: దీంట్లో 40 ప్రశ్నలు ఉంటాయి. విద్యార్హ తలు, ఉద్యోగ అనుభవానికి సంబంధించిన ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 45 నిమిషాలు.

- ప్రతి ప్రశ్నకూ 1 మార్కు. నెగెటివ్ మార్కులు లేవు. అన్‌రిజర్వుడ్/ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు కనీ సార్హత మార్కులు 40 శాతం. ఓబీసీ అభ్యర్థులకు 35 శాతం, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు 30 శాతం.
- బ్యాంక్, ఆర్ఆర్‌బీ, ఇతర పోటీ పరీక్షల పాత ప్రశ్న పత్రాలను సాధన చేయడం ద్వారా జన రల్ భాగంలోని అంశాలను మెరుగుపరుచుకో వచ్చు.
- నెగెటివ్ మార్కులు లేవుకాబట్టి ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ముందుగా తెలిసిన ప్రశ్నలకు సమాధానాలు రాసి, తర్వాత మిగతావాటినీ ప్రయత్నించాలి.

తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

వెబ్ డెవలప్‌మెంట్

సంస్థ: హెల్పర్4యూ సర్వీసెస్ **స్టైపెండ్:** నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: డిసెంబరు 1, 2023
అర్హతలు: ఆండ్రాయిడ్, సీఎస్ఎస్, జావా, జావాస్క్రిప్ట్, మైఎస్ క్యూఎల్, నోడ్.జేఎస్, పీహెచ్‌పీ, రియాక్ట్‌జేఎస్ నైపుణ్యాలు
internshala.com/i/74ed9a

యూఐ/యూఎక్స్ డిజైన్

సంస్థ: ఎమెండోఏఐ **స్టైపెండ్:** నెలకు రూ.10,000
దరఖాస్తు గడువు: డిసెం